

తాండూరు: పోలీస్‌స్టేషన్ ముందు బీఆర్ఎస్ నేతలు




మర్పల్లి: నినాదాలు చేస్తున్న నాయకులు




పరిగి పోలీస్‌స్టేషన్‌లో మున్సిపల్ చైర్మన్ అశోక్, బీఆర్ఎస్ నాయకులు

# ప్రజాపాలన ముసుగులో నియంతృత్వం

■ ఎమ్మెల్యే గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి ■ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం ■ కాంగ్రెస్ గుండాయిజానికి భయపడం ■ బీఆర్ఎస్ శ్రేణులు

తాండూరు, సెప్టెంబర్ 13: రాష్ట్రంలో కాంగ్రెస్ నియంత పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తాండూరులో బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయం సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజుగౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రం లో దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలం గాణలో అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యేపై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలను, వారి అనుచరులను అరెస్టు చేయాలన్నారు. న్యాయం కోసం మెట్లు ఎక్కిన వారిని అరెస్టు చేయడం సిగ్గుమాలిన పని అన్నారు. తెలంగాణ ఉద్యమంలా కాంగ్రెస్ ఆగడాలను వ్యతిరేకంగా ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

**పరిగి:** అక్రమ అరెస్టులు తగదని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రవీణ్‌కు మార్‌రెడ్డి పేర్కొన్నారు. పోలీసులు శుక్రవారం ఉదయం పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు



ధారూరులో..

ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య, మాజీ సర్పంచ్‌లు అశోక్‌వర్ధన్‌రెడ్డి, రాములు, ప్రవీణ్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంగు సంతోష్, కౌన్సిలర్లు ఎదిరె కృష్ణ వారాల రవీంద్ర, బొంబాయి నాగేశ్వర్, పీఏసీఎస్ డైరెక్టర్ హన్మంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రవికుమార్, శ్రీనివాస్, రవిరెడ్డి, సంజీవ్, శ్రీశైలం, విజయ్‌రెడ్డి తదితరులను ముందస్తు అరెస్ట్ చేసి మధ్యాహ్నం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని వదిలిపెట్టి బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సరికాదన్నారు.

**వికారాబాద్:** వికారాబాద్ పట్టణ పోలీసులు అర్ధరాత్రి అక్రమంగా బీఆర్ఎస్ పార్టీ



కొడంగల్‌లో..

నాయకులను అరెస్టు చేయడాన్ని పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ బీఫామ్ తో గెలిచి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న అరికెపూడి గాంధీ నేడు మాట మార్చి బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని కాంగ్రెస్ లో చేర లేదని ప్రజలను తప్పుదోవ పట్టించడాన్ని వారు తీవ్రంగా ఖండిం చారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడి దాడులకు తెగబడ్డ అరికెపూడి గాంధీపై చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులను నియంత్రించకపోతే బీఆర్ఎస్ ప్రతిదాడులకు సిద్ధపడు తుందని హెచ్చరించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలోకి రావాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారిని చూసి చీదరించుకుంటున్నారని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో సీనియర్ నాయకులు మంచన్పల్లి సురేశ్,సుభాన్ రెడ్డి, కృష్ణారెడ్డి, భరత్, కిశోర్, ప్రవీణ్, గాండ్ల మల్లికార్జున్, గోపి, లక్ష్మణ్, మల్లేశ్, కాశయ్య, దశరథ్ ఉన్నారు.



వికారాబాద్‌లో..



బొంరాస్‌పేటలో..

**కొడంగల్:** ఇందిరమ్మ రాజ్యమని అంటూనే. కాంగ్రెస్ నాయకులు గూండాయిజానికి పాల్పడుతున్నారని మున్సిపల్ కౌన్సిలర్ మధు సూదన్‌రావు యాదవ్, మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ కృష్ణ పేర్కొన్నారు. శుక్ర వారం బీఆర్ఎస్ నాయకులను ముందస్తు చర్యగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడికి పాల్పడిన ఎమ్మెల్యే గాంధీతో పాటు ఆయన అను చరులను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట:** బొంరాస్‌పేట మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హైదరాబాద్‌కు తరలి వెళ్తారన్న అనుమానంతో బొం రాస్‌పేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కోట్ల యాదగిరి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రవిగౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సలాం, మాజీ కోఆప్షన్ సభ్యుడు జలీల్ తదితరులను పోలీసులు అరెస్టు చేసి తరువాత విడిచి పెట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తమను అకారణంగా అరెస్టు చేయడం అక్రమమని విమర్శించారు.

**కులకచర్ల:** మండలంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ రాజశేఖర్‌గౌడ్, నాయకులు కడంపల్లి రఘు, లక్ష్మణ్, రాములుతో పాటు పలువురు ఉన్నారు

**మర్పల్లి:** ప్రజా పాలన ముసుగులో రేవంత్ సర్కార్ నియంత పాలన చేస్తున్నదని మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అశోక్, ప్రధానకార్యదర్శి రాచయ్య, యూత్ అధ్యక్షుడు మధుకర్ అన్నారు. మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముం దస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో టౌన్ ప్రెసిడెంట్ గఫార్, సొసైటీ డైరెక్టర్ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ రాజు, నాయకులు సోహెల్, గౌస్, రమేశ్ మిత్ర, పిర్యా నాయక్, వెంకటేశ్, అశోక్, సునీల్ తదితరులు ఉన్నారు..

**పెద్దేముల్:** కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని తట్టేపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిట్లపల్లి అంజయ్య మండిపడ్డాడు. శుక్రవారం పెద్దేముల్ పోలీసులు పలువురు మండల బీఆర్ఎస్ నాయ కులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మా ట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంజప్ప, అంజప్ప, సంజీవ్,తలారి వీరప్ప, రాము, ఈశ్వర్, శ్రావణ్‌కుమార్, ఇబ్రహీం, సికందర్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

**ధారూరు:** మండలంలో అరెస్టు అయిన వారిలో సీనియర్ నాయకులు లక్ష్మ య్య, రవీం దర్ నాయక్, జైపాల్‌రెడ్డి, సంతోష్‌కుమార్, రాజు, తదిత రులు ఉన్నారు.

**నవాబుపేట:** మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపు మేరకు హైదరాబాద్ లోని సీపీ కార్యాలయం ముట్టడిలో భాగంగా నవాబుపేట బీఆర్ఎస్ నాయకులను గురువారం అర్ధరాత్రి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పోలీసు స్టేషన్‌లో నిర్బంధించిన నేతలను శుక్రవారం మధ్యా హ్నం వదిలి వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలో ఇంతకు ఎక్కువ కేసులను ఎదుర్కొన్న సందర్భాలు చాలానే ఉన్నాయని ఉద్యమ కాలం నాటి సందర్భాలను గుర్తు జేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాణిక్‌రెడ్డి, శాంతి కుమార్ తదితర బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

**పూడూరు:** బీఆర్ఎస్ పార్టీ నాయకులను అణచి వేయాలని చూస్తే ఊరుకునేది లేదని మాజీ ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల పరిధిలోని నాయకులు రహీస్‌ఖాన్, ప్రవీణ్‌లతో పాటు మరికొంత మందిని హైదరాబాద్ వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం తగదన్నారు. పోరాటాలు బీఆర్ఎస్‌కు కొత్తకాదన్నారు.




కులకచర్లలో..




పెద్దేముల్‌లో..




బొంరాస్‌పేట పోలీస్‌స్టేషన్ ఎదుట..




నవాబుపేటలో..

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



నవాబుపేట, సెప్టెంబర్13: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య 22 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచే వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయరాం తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి, హిందీ దివస్



పెద్దేముల్, సెప్టెంబర్ 13: మండల పరిధిలోని కందనెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. అదే విధంగా హిందీ దివస్‌ను పురస్కరించుకొని ముందస్తుగా పలు విషయాలపై పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు వడిచర్ల సత్యం, పద్మ, సంతోష్‌కుమార్, జరీనాలను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం శివకుమార్,ఉపాధ్యాయులు శివప్రసాద్, శోభారాణి, అనురాధ, రాధాకృష్ణ, బస్వరాజు, రమాదేవి, సీతాలావణ్య, సుధీర్, స్వప్న, నర్సింహులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో పేర్లు సరి చూసుకోవాలి



ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేస్తున్న ఎంపీడీవో కరీం

పరిగి, సెప్టెంబర్ 13 : ఓటర్ల జాబితాలో తమ పేర్లు సరి చూసుకోవాలని పరిగి ఎంపీడీవో ఎం.ఎ.కరీం సూచించారు. శుక్రవారం పరిగి మండలం సయ్యద్‌పల్లి గ్రామంలో ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు ఉన్న యెడల గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని చెప్పారు. అలాగే గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట్ల వెంకట రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ సరళా రవీందర్‌రెడ్డి, తైలం వెంకటయ్య, నాయకులు గాండ్ల పరమేశ్వర్, కరణం రాములు, రావులపల్లి రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్, సెప్టెంబర్ 13: హిందీ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులు చంద్రకళ, లక్ష్మిలను సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 1949 సెప్టెంబర్ 14వ తేదీ నుంచి భారత ప్రభుత్వం హిందీ భాషను దేశ భాషగా గుర్తించినట్లు తెలిపారు. మాతృభాష తెలుగుకు మొదటి ప్రాధాన్యత ఉన్నప్పటికీ హిందీ భాషను నేర్చుకోవడం వల్ల దేశంలో ఎక్కడైనా భాష ఇబ్బంది ఉండదని తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఉమ్మడిగా ఒక భాష అవసరమని అప్పటి ప్రభుత్వం హిందీని జాతీయ భాషగా గుర్తించినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఈ రోజున హిందీ దీవస్‌ను నిర్వహించుకొంటున్నట్లు పేర్కొన్నారు.

## కొత్త గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలి



పెద్దేముల్, సెప్టెంబర్ 13 : మండల పరిధిలోని జయరాంతండా (ఓ) గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామంగా రచ్చకట్ట తండా గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు గ్రామస్తులు శుక్రవారం వికారాబాద్ కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు.

### మహబూబ్‌నగర్ రూట్‌లో
## ఉదయం బస్సులు నడపాలి




ఆర్టీసీ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

పరిగి, సెప్టెంబర్ 13: పరిగి నుంచి మహబూబ్‌నగర్ రూట్‌లో ఉదయం 7.30 గంటల నుంచి 8.30 గంటల సమయంలో ఆర్టీసీ బస్సులు నడిపించాల్సిందిగా పలువురు ఉపాధ్యాయులు ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు ఆర్టీసీ డిపోలో అధికారికి మెమోరాండం అందజేశారు. ఉదయం సమయంలో మహబూబ్‌నగర్ రూట్‌లో బస్సులు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు ఈ విషయమై డిపో మేనేజర్‌కు పలుమార్లు విన్నవించినా పొంతన లేని సమాధానాలు చెప్పి దాట వేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు వెంటనే మహబూబ్‌నగర్ రూట్‌లో ఉదయం సమయంలో బస్సులు నడిపిం చాలని వారు కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం|| అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580.
NT-332617

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా కక్షిదారుడు అయిన వై. అభిజీత్ S/O వై. ఈ ప్రసాద రెడ్డి, 33 సం|| లు, వ్యాపారవేత్త, ఫ్లాట్ నంబర్ 424, రోడ్ నంబర్ 78, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ - బార్వాద్ గ్రామము, కోటపల్లి మండలము, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రములో గల క్రింద కనబరచిన ఆస్తిని, క్రింద కనబరచిన వ్యక్తుల నందు ఖరీదుకు కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు సిద్ధముగా ఉన్నారు. ఇట్టి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గానీ, అనుభవము గానీ, క్లెయిములు గానీ ఉన్న మెడల, వాటిని నిరూపించు పత్రాలను, ఆధారాలను, నా యెదుట ఈ ప్రకటన వెలువడిన ఏడు(7)దినములలోగా హాజరు పరుచవలయును. అట్లు హాజరుపరచని యెడల నా కక్షిదారుడు ఆస్తిని వివాదరహితముగా భావించి క్రింద కనబరిచిన వ్యక్తుల నుండి రిజిష్టర్ చేయించుకొని, విక్రయ ధనాన్ని చెల్లిస్తాడు. తదుపరి ఉత్పన్నమయ్యే సమస్యలకు నా కక్షిదారుడు బాధ్యుడు కాదు.

| హక్కుదారుని పేరు | సర్వే నంబర్ | విస్తీర్ణము Ac-Guntas | హద్దులు |
|---|---|---|---|
| బేగరి రాములు S/O బేగరి పాపయ్య బార్వాద్, కోటపల్లి వికారాబాద్ జిల్లా | 129/ఆ/1 | ఎ 1-00 గుం|| | ఉ|| వై అభినవ్ ద|| సర్వే నెం. 131 తూ|| బేగరి శ్రీనివాస్ ప|| బేగరి రాములు |
| | మొత్తం | ఎ 1-00 గుం|| | |

వి. రోహిత్
న్యాయవాది, తెలంగాణ హైకోర్టు
H. No. 8-2-269/W/3, రోడ్ నెం. 2, బంజారా హిల్స్,
హైదారాబాద్ - 500033. మొబైల్ - 95500 10101